## తాగునీటి ఎద్దడికి పటిష్ట చర్యలు



తరువాయి 5 లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 07 ఏప్రిల్, 2024 | పేజీలు : 05

# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు...చట్టాలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు



నిబంధనలు ఉల్లంఘించి ఇంటి నెంబర్లు కేటాయిస్తున్న గ్రామపంచాయతీ అధికారులు

**ప్రజాపక్షం/ఏటూరునాగారం :** ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ భూములు చెరువు శిఖరం భూములు యదేచ్ఛగా అక్రమనకు గురి అవుతున్నాయి. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా మామూళ్ల మత్తులో బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయి. అక్రమఇంటి నిర్మాణాలకుఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా స్థానిక గ్రామపంచాయతీ అధికారులు పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకొని ఇంటి నెంబర్లు కేటాయిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఐటీడీఏ అంటేనే గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పడిన సంస్థ. ఏటూరు నాగారం క్రాస్ రోడ్డు లోని ఐటిడిఏ ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 210 లో ఉన్న ప్రభుత్వ స్థలాలను కొందరు ఆంధ్రావలస దారులు యదేచ్ఛగా కబ్జాలు చేసి ఆక్రమించుకున్నారు. ఎంతో విలువైన ఈ స్థలాల్లో మొదట టీ స్టాళ్ళు, పాన్ షాప్ ల పేరుతో మొదటగా చిన్న చిన్న డబ్బాలు ఏర్పాటు చేసుకొని నెమ్మదిగా స్థానిక ప్రజలు, ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఇదే అదునుగా అట్టి స్థలాలను కబ్జా చేసి షెడ్యూలను నిర్మించి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారు. అధికారుల అలసత్వంతోనే ఇలాంటి కబ్జాలు జరుగుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. తమకు చెందాల్సిన స్థలాలను చాలా వరకు కబ్జా చేసి ఆక్రమించినా ప్రభుత్వ అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. కళ్ళ ముందు ఇంత జరుగుతున్నా ఎందుకు మౌనంగా ఉన్నారు. అనేది వేయి నోళ్ళ ప్రశ్నగా మిగిలింది. స్థానిక ప్రజలకు, ఆదివాసీలకు గృహ నిర్మాణాలకు ఒక గుంట భూమి మాత్రం ఉంటే చాలు అనుకునే ఈ రోజుల్లో, వందల వేల గజాల స్థలాలను



కబ్జాలు చేసి ఆక్రమించుకున్నారు. ఇలాంటి కబ్జాలకు పాల్పడిన వారిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్న అధికారులు లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు అలసత్వం మాని ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న కబ్జాదారుల నుండి భూములను స్వాధీనం చేసుకొని చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# గుత్తి కోయ
# గుంపులలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ములుగు జిల్లాలోని గుత్తి కోయ గుంపులలో గిరిజనులకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, గిరిజనులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఏటూరు నాగారం మండలంలోని గుండెంగ వాయి గుత్తి కోయ గుంపులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏటూర్ నాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, పనులకు వెళ్లే సమయంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గుంపు ప్రాంతాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు ఎక్కువగా వినియోగించే చెలిమే త్రాగు నీటిని పరీక్షించారు. నీరు స్వచ్ఛమైనప్పటికీ ఆరోగ్య దృష్ట్యా వేడి చేసి చల్లార్చిన నీటిని సేవించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు తమ వివరాలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని, సంబంధిత ఏఎన్ఎం ఆశా వర్కర్స్ సహాయంతో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రసవ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సొంత వైద్యం చేయడం తల్లి బిడ్డకు ప్రమాదమని సూచించారు. గిరిజనుల ఆరోగ్యం విషయంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ పరిధిలోని గుంపు ప్రాంతాలను నిరంతరం ఆశ వర్కర్స్ , ఏఎన్ఎం లు నిరంతరం పర్యవేక్షించాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించడంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం గిరిజనుల జీవన విధానం, వారి యొక్క దినచర్య, వేసవికాలంలో అటవీ ప్రాంతంలో లభ్యమయ్యే ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. గిరిజనులకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అలెం అప్పయ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. 100 మందికి వివిధ ఆరోగ్య పరీక్షలు, 25 మందికి మలేరియా, 15 షుగర్ పరీక్షలు చేసామని, గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డబ్ల్యూఎస్ డిఈ వెంకటసతీష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్, ఏఈ మోహన్, గ్రిడ్ అధికారి సంధ్యారాణి , ఆర్ ఐ చిక్కుల కిరణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్, రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమలత, ఇద్దరు పోలింగ్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ కమల, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏటూర్ నాగారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

### ములుగు జిల్లాలో...

మన పిల్లల బంగారు భవిష్యత్తు కోసం చేపడుతున్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజతో కలిసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నార. ప్రతి పాఠశాలలో ఉన్న ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులను ఎంపిక చసి ఆదర్శ మహిళ కమిటీలో చోటు కల్పించడం జరుగుతుందని, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలికి, ప్రధానోపాధ్యాయులకు జాయింట్ చెక్ పవర్‌తో ప్రత్యేక బ్యాంక్ ఖాతాను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 353 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వాటిలో 122 పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, మిగిలిన 231 పాఠశాలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌళిక సదుపాయాల కల్పనకు పనులు చేపట్టాలని తెలిపారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి పనులను ప్రారంభం కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులను గుర్తించాలని, వాటికి ప్రతిపాదనలు రూపొందించి పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు, బాలుర టాయిలెట్లు, త్రాగునీటి సరఫరా, మైనర్ రిపేర్లు జూన్ 10 వరకు పూర్తయ్యే విధంగా ప్రణాళికబద్దంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు సంబంధించి నిధులకు ఎటువంటి కొరత లేదని, పనులు జరిగిన వెంటనే సంబంధిత బిల్లులను జిల్లా స్థాయిలో క్లియర్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌళిక వస్తువుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పనులు వెంటనే పూర్తి చేయాలి



### ✻ వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజాపక్షం/వరంగల్ (గీసుకొండ) :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 25 వేల లోపు ఉన్న పనులను తక్షణం చేపట్టి పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. గీసుకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ విధి విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఈ సమావేశానికి జిల్లా పాలనాధికారి ముఖ్యతిథిగా హాజరై మాట్లాడుతూ.. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. పాలనాధికారి ప్రావీణ్య మాట్లాడుతూ.. పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తలుపులు, కిటికీలు తదితర అత్యవసర పనులను వీఓ అధ్యక్షులతో పాటు ఆయా పాటశాలల ప్రధానోపాధ్యాయులు చేపట్టి పూర్తి చేయాలని బోర్లు వేయడానికి అనుమతి లేదన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనుల్లో ఇప్పటికే 80 నుంచి 90 శాతం పనులు పూర్తయితే మిగిలి పనులను పూర్తిచేసి వాటిని సద్వినియోగంలోకి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వాసంతి, ఎంఈఓ సత్యనారాయణ, మండల నోడల్ అధికారి రవీందర్, పీఆర్ ఏఈ సుధాకర్, సెర్ప్ ఏపీఎం సురేష్‌కుమార్, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన తహసీల్దారు

**ప్రజాపక్షం/సంగెం :** సంగెం మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వ ర్యంలో గ్రామపంచాయతీ ఎదుట ఏర్పాటుచే సిన చలివేంద్రాన్ని శనివారం తహసీల్దారు రాజ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్, ఆర్ఐ బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామానికి ఆర్టీసి బస్సును పునరుద్ధరించాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండలంలోని లింగంపల్లి గ్రామానికి గత సంవత్సరం నుండి ఆర్టీసి బస్సు రాకపోవడంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం మండల ఇంచార్జి సుంచు విజేందర్ అన్నారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో జనగామ ఆర్టీసి డిపో అసిస్టెంట్ మేనేజర్‌ను లింగంపల్లి గ్రామానికి ఆర్టీసి బస్సును పునరుద్దరించాలని కోరుతూ సీపీఎం బృందం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ గతంలో గజ్వేల్ ప్రజ్ఞా పూర్ డిపోకు చెందిన ఆర్టీసి బస్సు లింగంపల్లి మీదుగా హైధరాబాద్‌కు, చేర్యాలకు వెళ్లేదని ఆ బస్సు ప్రస్తుతం రావడం లేదన్నారు. జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి రావాలన్నా చేర్యాలకు వెళ్లి బచ్చన్నపేటకు రావాల్సి వస్తుం దన్నారు. ఇప్పటికైనా లింగంపల్లి నుండి బచ్చ న్నపేట మీదుగా జిల్లా కేంద్రానికి ఒక రోజుకు రెండు ట్రిప్పులు బస్సు నడిచే విధంగా ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటి సభ్యులు వెంకటవ్వ, అన్నెబోయిన రాజు, తాడెం రాములు, పొన్నాల రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్య కేసులో ఒకరి రిమాండ్, మరొకరు పరారీలో...

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** రైతు కొమ్మాట రఘుపతి ఆత్మహత్య కేసులో ఒక నిందితుడు రిమాండ్ చేయగా మరొక ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నట్లు బచ్చన్నపేట ఎస్ఐ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామానికి చెందిన రైతు కొమ్మాట రఘుపతి ఆత్మహత్య చేసుకున్న కేసులో శనివారం మండల సర్వేయర్ కుక్క రవీందర్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సీనియర్ అసి స్టెంట్ సుమన్ పరారీలో ఉన్నాడన్నారు. అతని కోసం గాలింపు కొనసాగుతుందన్నారు.

## పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం



**ప్రజాపక్షం/జనగామటౌన్ :** ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్సీ అభ్యర్థులకు గ్రూప్స్ 1,2,3,4, ఎస్ఎస్‌సీ, బ్యాంక్, తదితర పోటీ పరీక్షలకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ తరగతు లను ఈనెల 8వ తేదీ నుండి స్థానిక ధర్మకంచ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వ హించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె దయానంద రాణి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 8వ తేదీ నుంచి తరగతులకు ఉదయం 9గంటలకు హాజరుకావాలని కోరారు.

## గుణాత్మక విద్య సాధించడమే లక్ష్యం



**ప్రజాపక్షం/కమలాపూర్ :** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సమావేశం హన్మకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రధా నోపాధ్యాయులకు, వివో చైర్ పర్సన్ లకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ ఎంపిడివో బాబు మాట్లా డుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థను బలోపేతం చేయుటకు పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జీవో ఎంఎస్ నెంబర్ 5 జారీ చేయడం జరిగింది. దీని ద్వారా గుణా త్మక విద్య సాధించుటకు పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో ఎస్‌హెచ్‌జి, ఏఎల్ఎఫ్ భాగస్వామ్యం చేయడం ద్వారా గుణాత్మక విద్య సాధించే లక్ష్యం సహకారం అవుతుందని ఎంపిడివో బాబు తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి రామకృష్ణ రాజు మాట్లాడుతూ... పాఠశాల పర్యవేక్షణ, మౌళిక వస్తువుల కల్పన, విద్యార్థులకు అవసరమైన ఏక రూప దుస్తులు, మధ్యాహ్నం భోజనం, పాఠశాల పరిశు భ్రత మొదలగు కార్యక్రమాలను పాఠశాలలో ఈ కమీ టీలు చేపట్టడం ద్వారా జరుగుతుందని తెలిపారు. తర గతి గదులకు చిన్నపాటి మరమ్మత్తులు, తాగునీటి వసతి కల్పించుట, తరగతి గదులకు మేజర్ రిపేర్, పాఠశా లలో ఉన్న ప్రస్తుత మరుగుదొడ్ల రిపేర్, తరగతి గదిలో విద్యుదీకరణ బాలిక మరుగుదొడ్ల నిర్మాణం (ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ ద్వారా) పనులు జరుగుతాయని, కలెక్టర్ పాఠశాలకు సంబంధించి పనులకు యుడైస్ లో పేర్కొన్న విధంగా అవసరమైన నిధులను జిల్లా సమాఖ్య లకు మంజూరు చేశారు. జిల్లా కలెక్టర్ సాంకేతిక నిపు ణుల బృందాన్ని ఎంపిక చేసి వారి ద్వారా ఈ పనులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశా లల వివో చైర్ పర్సన్ లు, ఏఈలు, ఏపివో, సూపర్‌వై జర్లు, సిఆర్‌పిలు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్, ఎంపిడివో సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## తులసి కృష్ణవేణి సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మంచి ఉపాధ్యాయురలిగా సామాజిక కార్యక్రమాలలో చురుకుగా ఉండే తులసి కృష్ణవేణి అకాల మరణం విచారకరమని డీఈవో రాము అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తులసి కృష్ణవేణి సంస్మరణ సభ కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో రాము మాట్లాడుతూ మంచి ఉపాధ్యాయులను ఎపుడు గుర్తుంచుకుంటారని, విద్యార్థుల శ్రేయస్సు కొరకు పనిచేస్తూ చెరగని ముద్రను కృష్ణవేణి వేశారని కుటుంబ సహాయార్థం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూ.6లక్షలు సహాయం చేయడం నిజంగా అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖ ర్‌రెడ్డి, రంజిత్‌కుమార్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, కోశాధికారి సుధాకర్, జిల్లా కార్యదర్శి కృష్ణ, మండల నోడల్ అధికారి డీవీఎల్ఎన్ మూర్తి, హెచ్‌ఎం కృష్ణమోహన్, బాధ్యులు శ్రీధర్, లలిత, నీలకంఘం, పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్, లక్ష్మి పావని, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బహిరంగ సభకు జన జాతర



**ప్రజాపక్షం/కమలాపూర్ :** హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు కమలా పూర్ మండలం నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కో ఆర్డినేటర్ తవుటం రవీందర్ మాట్లాడుతూ... ఏఐసిసి నుండి రాహుల్ గాంధీ, మల్లిఖార్జున కార్గే, ప్రియాంక గాంధీ వంటి అగ్రనేతలు హజరుకానున్నారని అన్నారు. సభలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయ కులు పెద్ద ఎత్తున తరలివెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, దేశిని ఐలయ్య గౌడ్, బొల్లం రాజిరెడ్డి, ఆడపు విజయ, కృష్ణమూర్తి, పరుశురాములు, అశోక్, రమేష్, ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు.

## గిరిజన విద్యార్థుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో ముఖ్య కార్యక ర్తల సమావేశం చౌలం బాబు అధ్యక్షతన రాజుపేటలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాదషా నాగ రమేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రస్థాయి గిరిజన సదస్సు ఏటూర్ నాగారం లో పెట్టడం చాలా ఆనందకరము అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వ ర్యంలో ఏప్రిల్ 11, 12 తేదీలలో ములుగు జిల్లా, ఏటూరు నాగారంలో రాష్ట్ర స్థాయి గిరిజన విద్యార్థుల సదస్సు నిర్వహిస్తుంది. రాష్ట్రంలో గిరిజనుల విద్య అభి వృధి కావాలని, అక్షరాస్యత సాధించి, ఉన్నత చదువు లకు వెళ్లి ఉద్యోగాలు చేయాలనే దృక్పథంతో అనేక పథ కాలు పాలకులు తెచ్చారు. కానీ పాలిస్తున్న పాలకులు ఆర్భాటాలు తప్ప గిరిజన ప్రజల విద్యార్థుల, నిరుద్యోగు లకు జీవితాల నిజమైన మార్పుకు, అభివృద్ధికి చిత్తశుద్ధి చూపించడం లేదు. మన రాష్ట్రంలో గిరిజన విద్యకు గత అనేక సంవత్సరాలుగా నిధులు కేటాయించడం లేదు. వీరి విద్య అభివృధికి ఏర్పాటు చేసిన ఐటీడీఏలు కేవలం మానిటరింగ్ కు మాత్రమే పరిమితం అయ్యాయి తప్ప అభివృద్ధికి నిధులు ఇచ్చేపరిస్థితి లేదు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. అవసరం ఉన్న ప్రాంతాల్లో జూనియర్, డిగ్రీ ఇతర ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గిరిజన విద్యార్థులు చదువు తున్న వసతి గృహాలు,ఆశ్రమ పాఠశాలలకు సరైన సౌక ర్యాలు కల్పించడం లేదు. టీచర్ పోస్టులు భర్తీ, వసతి గృహాలలో నాణ్యమైన భోజనం,సరిపడా కాస్మోటిక్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించడం లేదు, అనేక సమస్యలతోనే అరకొర చదువులు కొనసాగిస్తు న్నారు. నూతన భవనాలులేక, లైబ్రరీ, పోటి ప్రపం చంలో అవసరం అయిన కంప్యూటర్ విద్య ఉసేలేదు. రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై నికరంగా ఛాంపి యన్ గా పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ గిరిజన విద్యార్థుల సమస్యలపై కార్యచరణ రూపొందించి భవిష్యత్ రాష్ట్రంలో వారి హక్కులకై పోరాడేందుకు ఈ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తుంది. ఈ సదస్సులో గిరిజన చట్టాలు అమలు, విద్యా, వైద్యం ,ఉపాధి,ఉన్నత విద్య అవకా శాలు, స్థానిక పరిశ్రమలుఏర్పాటు తదితర అంశాలపై నిర్దిష్టంగా చర్చించి భవిష్యత్తు కార్యచరణ నిర్దేశిస్తూ ఉంది.ఆశయ బలం తప్ప ఆర్థిక బలం లేని ఎస్ఎఫ్ఐకు ఈ రాష్ట్ర స్థాయి సదస్సు జయప్రదానికై అందరూ కలిసి జయప్రదం చేయగలరని కోరుతున్నాం. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి, మండల కమిటీ సభ్యులు డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలించిన వారిపై కేసు నమోదు : ఎస్ఐ

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మండలంలోని నెల్లుట్ల గ్రామశివా రులోని వాగు వద్ద నుండి అక్రమంగా ఇసుక తరలించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చింత రాజు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా దొంగతనంగా వాగులో నుండి అక్రమంగా ఆసుకను కడారి శ్రీకాంత్, కడారి ప్రశాంత్‌లు ట్రాలీఆటోలో తరలిస్తుండగా పట్టుకొని రెండు ఆటోలను సీజ్‌చేసి కేసు దర్యాప్తు చేపట్టడం జరుగుతుందన్నారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## స్వీప్ ప్రచారంతో ఓటర్లను చైతన్యం చేయాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** భారత ఎన్నికల సంఘం చేపడు తున్న స్వీప్ ప్రచారం ద్వారా ఓటర్లలో చైతన్యం చేయాలని జిల్లా కలె క్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్వీప్ ప్రచారంపై అదనపు కలెక్టర్ పింకేష్‌కు మార్, రోహిత్‌సింగ్‌తో కలిసి సమీక్ష నిర్వయించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ ద్వారా ఓటర్లు సక్రమంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. కళాశాలలో ఆసిక్తి కలిగిన విద్యార్థులను బ్రాండ్ అంబాసిడర్లుగా గుర్తిపూ 5కె రన్ చేపట్టాలన్నారు. గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఇంటింటికి ప్రచారం నిర్వయించాలన్నారు. ప్లెక్సీలు, ప్లకార్డులతో నినాధాలు చేయిస్తూ అవగాహన కల్పించాలన్నారు. యువ ఓటర్ల సంఖ్య పెంచాలని, పోలింగ్‌పై 13న ప్రదర్శన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ అనిల్‌కుమార్, ఆర్‌డిఓలు కొమురయ్య, వెంకన్న, స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి చట్టాలు, హక్కులు సాధించిన మహనీయుడు బిటిఆర్

**ప్రజాపక్షం/పాలకుర్తి :** కార్మిక వర్గానికి చట్టాలు, హక్కులు సాధిం చిన మహనీయుడు కామ్రెడ్ బీటీ రణదేవ్ అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న తెలిపారు. శనివారం మండల కేంద్రంలో బీటీ రణదేవ్ 34వ వర్ధంతిని పురస్కరించుకొని సీఐ టీయూ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సోమన్న హాజరై మాట్లా డుతూ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలతోపాటు సామా జిక అణిచివేతకు వ్యతిరేకంగా కార్మిక వర్గ సామాజిక సమస్యలపై బీటీఆర్ స్పూర్తితో ఉద్యమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య, ఎండీ మైబు, షేర్ సమ్మయ్య, బోడ యాకన్న, గాదెపాక రాములు, చిక్కుడు పరమేష్, ఎండీ గుంషా, ఎండీ అబ్బాస్, ఈరెంటి నాగన్న, షేరు ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లను అమలుచేయాలని రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ఆదుకో వాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ఎండిన పంటలకు మద్దతుగా చేపట్టిన రైతుల మహాధర్నాకు ఆయన హాజరై మాట్లాడుతూ ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. రైతులు పండించిన పంటలకు క్వింటాకు బోనస్ రూ.500లు ఎప్పుడిస్తారని, రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీలు నల్ల నాగిరెడ్డి, అనిమిరెడ్డి, మండల పార్టీ అధ్య క్షులు పసునూరి నవీన్, రామోజీ, జెడ్పీటీసీలు శ్రీనివాసరావు, శ్రీని వాస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, జరుపుల బాలు నాయక్, ముస్కు రాంబాబు, మాచర్ల ఎల్లయ్య, ఐలయ్య, అశోక్‌రెడ్డి, గాంధీ నాయక్, వెంకన్న, యాకయ్య, పేరం రాము, సుధీర్‌రెడ్డి, శ్రీనివాస్, యాకూబ్, మధు, వెంకటేశ్వరు, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు దీక్ష చేపట్టిన బిఆర్ఎస్ శ్రేణులు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** ములుగు జడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి ములుగు జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబుల ఆదేశాల మేరకు శనివారం గోవిందరావుపేట మండలంలో ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్ ఆధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి తర్వాత రైతన్నల నడ్డి విరిసిందని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతన్న అదేవిధంగా ఆరు గ్యారెంటీల పేరుతో అసలుకే మోసం చేసిందని ఆర్‌టిసి బస్సు తప్పా ఏ ఒక్కటి ఇంత వరకు అమలు చేయలేదని రెండు లక్షల రుణమాఫీ ఇవ్వలేదని పెంచలేదని వికలాంగుల పింఛన్లు అంత మాత్రమే ఉందని, అత్తా కోడల్లా పెంచులు ఇవ్వడం లేదని రెండు లక్షల రైతుల రుణ మాఫీ రైతుబంధు, కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత నాలుగు నెలలు అవుతుంది. రైతుబంధు క్రింద పదివేల బదులు రూ.15 ఇస్తానన్నారు. డిసెంబర్ 9 తేదీలలోపు అమలు చేస్తానని ప్రజలు పలికిన కాంగ్రెస్ నాయకులకు ఎంపి ఎన్నికలలో బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగి హక్కే లేదని గ్రామ గ్రామాల తిరగపడాలని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని గ్రామాలలోకి రానివ్వమని రైతులు కోరుతున్నారు. రాబోయే సంస్థాగత ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీని అడగండి ప్రజల గోస కాంగ్రెస్ పార్టీకి తగులుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ భారత్ పేరుతో కాలయాపన చేస్తుందని, గత ప్రభుత్వానిన బదనాం చేయడం కోసం



కుట్రపూరితంగానే రైతులకు త్రాగునీరు సాగునీరు ఇవ్వడం లేదని ఏసింగ్ పంట సాగులో ఐదు లక్షల ఎకరాలు ఎండిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు అకినపల్లి రమేష్, మండల ఉపాధ్యక్షుడు చుక్క గట్టయ్య, ఉద్యమ కారుడు అజ్మీర సురేష్, ఊట్ల మోహన్, నిమ్మగడ్డ స్వామి, బాలాజీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాలోతు గాంధీ, పూర్ణచందర్ పాల్గొన్నారు.

## జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ప్రజాపక్షం/తొర్రూరు :** కాంగ్రెస్ పార్టీ శనివారం తుక్కుగూడలో నిర్వహిస్తున్న జన జాతర సభకు పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్ళారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మాజీ టీపీసీసీ సభ్యులు నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల మెనిపేస్టోను తెలంగాణలో ప్రకటించేందుకు జన జాతర సభను ఏర్పాటు చేసిందని, పేద ప్రజల పక్షాన, పేదల అభివృద్ధే ధ్యేయంగా పార్టీ ముందుకు సాగుతుందన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** విద్యార్థులు చిన్నతనం నుండే కష్టపడి చదువుకోవాలని వికాస్ పాఠశాల కరస్పాడెంట్ తాళ్ళపల్లి రమేష్ అన్నారు. శనివారం తొర్రూరు పట్టణంలోని వికాస్ పాఠశాలలో ఐఐటి, ఒలింపియాడ్, కాలిగ్రఫిలో ప్రతిభ కనబర్చిన వారికి మెడల్స్, సర్టిఫికెట్స్ అందించారు. ఈసందర్భంగా కరస్పాడెంట్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్సు అభివృద్ధి చెందిన ఈరోజుల్లో సాంకేతిక విద్యతో పాటు, సామాజిక స్పృహ కలిగి విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలన్నారు. సెల్ ఫోన్లు, టివీలకు దూరంగా ఉంటూ విద్యపై పట్టు సాధించి అన్ని రంగాలలో ముందుండాలన్నారు. అనంతరం విద్యార్థులకు మెడల్స్ పంపిణి చేశారు.

## జ్వాలా ట్రస్ట్ ఆధ్యర్యంలో ఇఫ్తారు విందు

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలంలోని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పొదుమూరు లో ఉన్నటువంటి మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ, పవిత్రమైన రంజాన్ నెలలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని హిందూ ముస్లిం భాయి భాయి అనే విధంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగపేట సబ్ ఇన్ స్పెక్టర్ రవికుమార్ వారి సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ట్రస్ట్ ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్, గౌరవ సలహాదారులు సయ్యద్ బాబా, కార్యదర్శి బండపల్లి రవి, ప్రచార కార్యదర్శి మహమ్మద్, ఇంతియాజ్, గగ్గూరి మహేష్, కార్యవర్గ సభ్యులు ఖాలీద్, అఫ్రోజ్, ముజీమ్, మిగతా సభ్యులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మురుగు కాలువలు

### దుర్వాసన వెధజలుతున్నా పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** మండల కేంద్రంలోని మానసపల్లి 12వ వార్డులో మురుగు కాలువలో చెత్త చెదారం. వ్యర్థ పదార్థాలతో కాలువలో నీరు బయటికి పోకుండా మురుగు నీరు నిలకడగా ఉండి అధ్వానంగా తయారయింది. దీంతో కాల్వలో నుండి దుర్వాసన వెదజల్లుతుంది. ఈ కాల్వల ద్వారా దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వారానికి ఒకసారైనా సైడు కాలువలు శుభ్రం చేయాల్సిన గ్రామపంచాయతీ అధికారులు. సిబ్బందికి గ్రామస్తులు పలుసార్లు సమస్యను వారి దృష్టికి తీసుకు పోయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని అధికారుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా ఇంటి పన్నులు నీటి పన్నులు వసూలు చేస్తున్న గ్రామ పంచాయతీ అధికారులు సిబ్బంది, గ్రామాలలో రోడ్ల సైడ్



కాలువలు శుభ్రం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి రోడ్ల సైడ్ కాలలు శుభ్రం చేయాలని కోరుతున్నారు. ప్రధాన రహదారిపై కూడా ఇసుక పేరుకు పోయి రోడ్లు అద్వానంగా మారాయి. ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయి ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సాంస్కృతికోద్యమ సారథి కానూరికి విప్లవ జోహర్లు




**ప్రజాపక్షం/కొత్తగూడ :** విప్లవ సాంస్కృతికోద్యమ సారథి కామ్రేడ్ కానూరి వేంకటేశ్వరరావు అని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇడంపాక శ్రీశైలం అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం, నక్సల్‌బరి, వీర శ్రీకాకుళం. గిరిజన పోరాటలలో కామ్రేడ్ కానూరి రచనలు, బుర్రకథలు ఎంతో దోహదం చేశాయని అన్నారు. ఎమర్జెన్సి చీకటి రోజుల్లో కానూరి పాటలు ఉద్యమా కెరాటాలుగా విజృంబించాయని అన్నారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో అమరులైన విప్లవ వీరులపై అనేక రచనలు చేసి ప్రజలను చైతన్యం చేశాడని పేర్కొన్నారు. పాలకవర్గ వాదులపై వ్యంగ్య రచనలు చేసి గ్రామాల్లో ప్రభుత్వాల తీరును ఎండగట్టారని అన్నారు. విప్లవోద్యమ పోరాటంలో కామ్రేడ్ కానూరి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య లో సాగుతూ ప్రజల పక్షాన నిలబడ్డాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగన్న, నారయణరేడ్డి, ముత్తన్న, లక్ష్మయ్య, కొమురయ్య పాల్గోన్నారు.

## రైతులకు ఎల్లప్పడు అండగా ఉంటాం

**ప్రజాపక్షం/నర్సంపేట :** ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల పంటల ఎండిపోతున్నాయని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూ అండగా నిలుస్తానని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. నర్సంపేట పట్టణంలోని మాధన్నపేట రోడ్డు లోని సిటిజెన్స్ క్లబ్ రైతు నిరసన దీక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ మాలోతు కవిత ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలు గెలిపించిన ప్రాంతం శస్యశ్యామలంగా ఉండాలని మనం ఉంటే, ఎవరు ఎక్కడిపోతే మనకేంటి అనే భావనలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. బోనస్ పేరు చెప్పి రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలన అంటే ప్రజాపాలన కదా... ప్రజా పాలన అంటే ఉన్నవాటిని అడ్డుకోవడమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫేస్టోలో (అభయహస్తం) పేజినెంబర్ 8లో చాలా స్పష్టంగా ఉందన్నారు. వరి పంట క్వింటాల్‌కు రూ.500 బోనస్, మొక్కజొన్న పంట క్వింటాల్‌కి రూ. 330బోనస్‌లతో పాటు ఇతర పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పారన్నారు. చెప్పినట్లుగా బోనస్ డబ్బులు ఖచ్చితంగా రైతుల ఖాతాల్లో వేయాలని, లేకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు ఊర్లో అడుగుపెట్టనివ్వరన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం మాటలపై నమ్మకం లేక, వారిపై విశ్వాసం కొల్పోయి నేడు నియోజకవర్గంలో 40వేల ఎకరాల రైతులు పంటలు వేయకుండా ఖాళీగా ఉంచారన్నారు. దీని కారణంగా నియోజకవర్గంలో అధిక మొత్తం దిగుబడి నష్టపోయిందన్నారు. కేసీఆర్ చొరవతో రామప్ప, పాకాల, రంగయ్య చెరువు ప్రాజెక్టుల ద్వారా గతంలో ఈ ఉగాది పండగ సమయానికి నియోజవర్గంలోని 292 చెరువులు మత్తడి పోయించిన దమ్మున పార్టీ బిఆర్ఎస్‌అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, జడ్పీఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, పీఏసీఎస్ చైర్మన్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఆర్ఎస్ఎస్ డైరెక్టర్లు , ఎంపిపిలు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## చేరాలు మరణం సిపిఐకి తీరని లోటు

**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి :** మొగుళ్లపల్లి మండల సిపిఐ సీనియర్ నాయకులు భాష బోయిన చేరాలు గుండె పోటుతో అకాల మరణం చెందడం పార్టీకి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలానికి చెందిన కామ్రేడ్ భాష బోయిన చేరాలు మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబానికి సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం నిబద్ధతగా పని చేసిన చేరాలుకు సిపిఐ జిల్లా కమిటీ పక్షాన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## చలో తుక్కుగూడ జన జాతర



**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ :** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణ రావు అదేశాల మేరకు భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్వర్యంలో ఛలో తుక్కుగూడ జాతర భారీ బహిరంగ సభ కు భారీ కాన్వాయితో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ మాట్లడుతూ లోక్ సభ ఎన్నికలలో దేశమంతా అమలు పరిచే కాంగ్రెస్ పార్టీ మేనిఫస్టో విడుదల భారీ బహిరంగ సభ మన తెలంగాణలో జరుగుతున్న సందర్బంగా కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా భారీ కాన్వాయ్ తో బయల్దేరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లూరి సమ్మయ్య, కేతరాజు సాంబమూర్తి, ముంజల రవీందర్,బేతల్లి మధుకర్ రెడ్డి, బొడ్డు అశోక్, పైడిపల్లి రమేష్, షేక్ హుస్సేన్, చెరుకు తోట శ్రీరాములు, కురిమిళ్ళ శ్రీనివాస్, కుడుదుల శంకర్, రత్నం సమ్మిరెడ్డి, తాటి అశోక్, బైరెడ్డి లక్ష్మారెడ్డి, కోరుట్ల నవీన్, సోతుకు సమ్మయ్య, తాత సంపత్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలి వెళ్లారు.

### ఏటూరునాగారం నుంచి...



తుక్కుగూడ లో జరిగే తెలంగాణా జనజాతర భారీ బహిరంగ సభకు ఏటూరు నాగారం ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల నుండి మండల కాంగ్రెస్ నాయకులు శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫస్టో విడుదల, ముఖ్యఅతిధులుగా విచేయుచున్న మన ప్రియతమా నాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/ఏటూరునాగారం :** పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ఎర్రబెల్లి మనోజ్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఇటువలే మరణించిన 3 వార్డ్ లో ఏర్రల్ల సమ్మక్క దశదినకర్మ కు 50 కేజీల బియ్యం,20 కేజీ చికెన్, రూ. 2000 ఆర్థిక సహాయం అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర, లాలయ్య, శివాలయం చైర్మన్ మడుగురి ప్రసాద్, టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈరవేని రాంలాల్ పాల్గొన్నారు.

# దళారీలను నమ్మి ప్రజలు మోసపోవద్దు

**ప్రజాపక్షం/నర్సంపేట :** ప్రభుత్వ స్కీంలపై మధ్యవర్తి దళారీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని జిల్లా కార్మిక శాఖ కమీషనర్ రమేష్‌బాబు అన్నారు. నర్సంపేట కార్మిక శాఖ కార్యాలయం పరిధిలో గల మీసేవ నిర్వహకులపై అందిన ఫిర్యాదు మేరకు నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణమండపంలో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట డివిజన్‌లోని ఆరు మండలాల్లో మీసేవా కేంద్రాల నిర్వహకులు గ్రామ గ్రామాల్లో తమ ఏజెంట్లను నియమించుకొని కేంద్ర కార్మిక శాఖ ద్వారా మంజూరు చేయవల్సిన కార్మిక నమోదు మీసేవ కేంద్రాలలో కాకుండా, రాత్రి సమయాల్లో గ్రామాల్లో లాప్‌టాప్‌లు పట్టుకోని కార్డులు నమోదు చేయడం జరుగుతుందని, అంతేకాకుండా నర్సంపేట పరిధిలోని ఇతర మీసేవా కేంద్రాలలో ఎవరైనా లేబర్ కార్డులు ఆన్‌లైన్ చేస్తే వారికి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నటువంటి విషయాలు మాదృష్టికి వచ్చాయన్నారు. అలాగే కార్మిక శాఖ ద్వారా వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకునే వేసులుబాటు మీసేవల ద్వారా ఆన్‌లైన్ చేయడానికి అనుమతినివ్వడంతో ఆ దరఖాస్తుల ఆన్‌లైన్‌కు ప్రభుత్వం రూ. 38లు సేవ రుసుమును నిర్ణయించిందన్నారు. కాని డెలివరి, మ్యారేజి, సహజ మరణం, వంటి దరఖాస్తుల ఆన్‌లైన్‌కు రూ. 500 నుండి రూ. 800, వెయ్యి రూపాయల వరకు చార్జీ చేస్తున్నారన్నారు. అంతేకాకుండా కార్మిక శాఖ అధికారులు మాకు చాలా దగ్గర, ఆన్‌లైన్ చేసిన దరఖాస్తులు స్వయంగా అధికారులకు మేమే అందించి మీకు డబ్బులు వచ్చే విధంగా చేస్తా అనే దళారీలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కార్మికులు ఆన్‌లైన్ చేసిన దరఖాస్తులను నేరుగా కార్మిక శాఖ కార్యాలయంలోనే సమర్పించి కార్యాలయ సిబ్బంది చేత రశీదు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మీసేవా ఈఎండి రాజ్‌కుమార్, ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోవర్ధన్, టిఆర్‌ఎస్‌కెవి అనుబంధ కార్మిక సంఘం జిల్లా కార్మిక సంఘం ప్రతినిధి పాలడుగుల రమేష్, ఏఐఎఫ్‌టియూ నాయకులు మోడెం మల్లేషం, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## చదువు ఒక్కటే పేదల జీవితాన్ని మార్చే ఆయుధం



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామం లోని ఎంపీపీస్ పాఠశాలలో ఈ రోజు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయినా సంగం నాగరాజు పాఠశాల విద్యార్థుల కోసం లైబ్రరీ ఏర్పాటులో భాగంగా బీరువాను, వివిధ కథల, జనరల్ నాలెడ్జి , ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలు, మ్యాపులు, ఛార్ట్ అందించటం జరిగింది. చదువుల్లో ప్రతిభ కనపర్చిన పిల్లలకు ప్రశంశా పత్రాలు, మొమెంటోలు అందజేశారు. పిల్లలకు స్నాక్స్ అందించి వారితో సరదాగా గడిపారు. సంగం నాగరాజు ని పాఠశాల ఉపాధ్యాయులు రవి బాలాజీ శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలియచేసారు. ఈ సందర్భంగా సంగం నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బడి బాట పట్టాలని, చదువు ఒక్కటే పేదవాడి ఆయుధం అని, తన జీవితం లో ఎన్నో కష్టాలు ఎదురైనా, చదువుని నమ్ముకొని ముందుకు సాగాను అని, చదువే నన్ను ఈ రోజు ఉన్నత స్థానాలో నిలిపింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ వహీద్, సాదిక్, మల్లికార్జున్, కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** బిజెపి 44వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిషిధర్ రెడ్డి బిజెపి జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిషిధర్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం దేశం కోసం పని చేసే పార్టీ బిజెపి పార్టీ అని,నిర్మాణ సమయం నుండి ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత దేశం ఒక్క విశ్వ గురువుగా భోధించే స్థాయి కి బిజెపి పార్టీ కృషి చేసిందన్నారు. ఇలానే అనేక అంశాలను దేశాన్ని అభివృద్ధి లో ముందు ఉంచుతూ ఎంతో మంది కి అండగా పార్టీ నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగదీశ్వర్, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ బహిరంగసభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌ల పిలుపు మేరకు తుక్కుగూడ వేదికగా ఏర్పాటుచేసిన జనజాతర సభకు వెంకటాపూర్, పాపయ్యపల్లి నుండి కాంగ్రెస్ నాయకులు పెద్దయెత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మూడెడ్ల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి రాజ వేణుగోపాల్‌రెడ్డి, బోడ రాములు, ఇజ్జగిరి ఐలుమల్లు, నడిగోటి రాజయ్య, అజ్మీర మోహన్, శ్రీనివాస్ ఉన్నారు.

## మార్కండేయ కాలనీలో బెంచీల వితరణ

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని మార్కండేయ కాలనీలో కాలనీవాసులు సేద తీరడానికి చిందం పరమేశ్వర్ జ్ఞాపకార్థం చిందం ప్రశాంత్, వీరన్నలు బెంచీల వితరణ శనివారం చేపట్టారు. ఈసందర్భంగా చిందం ప్రశాంత్ మాట్లాడుతూ బియాస్ నదిలో దుర్మరణం పాలైన పరమేశ్వర్ జ్ఞాపకార్థం బెంచిలు అందించినట్లు తెలిపారు. అంబేద్కర్ సెంటర్‌లో గత తొమ్మిది సంవత్సరాలు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని నడిపిస్తున్నట్లు తెలిపారు. మార్కండేయ కాలనీవాసులకు సేవ చేసుకునే భాగ్యం దక్కినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పెండెం శివానంద్, కార్యదర్శి బాల్నె సుభాష్, ఉపాధ్యక్షుడు ఆడెపు కొమ్మాలు, ముఖ్య సలహాదారులు కూచన రవీందర్, జడల శ్రీనివాస్, గొల్లపల్లి మల్లేషం, గాజుల రమేష్, పలువురు పాల్గొన్నారు.

## డ్యామేజ్ కథ అడ్డం తిరిగింది ముందే కూసిన కోయిలలకు







**ప్రజాపక్షం/నెక్కొండ :** పార్లమెంట్ ఎన్నికలలో ఎంపి టికెట్ ఆశించిన కొందరు నేతలు అత్యుత్సాహంగా మానుకోట పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ఆయా పార్టీల ఎన్నికల గుర్తుతో వాల్ రేటింగ్ చేయించారు. భారతీయ జనతా పార్టీ నుండి జాటోత్ హుస్సేన్ నాయక్ గతంలో పార్లమెంట్ శాసనసభకు మానుకోట నుండి పోటీ చేసిన వ్యక్తి మరల తనకే ఎంపి సీటు వస్తుందని ఆశతో ఇలా వాల్ రైటింగ్ చేయించారు. కానీ ఆ మధ్య జరిగిన ఎంఎల్‌సి ఎన్నికలలో ఓటింగ్ జరిగే రోజు నెల్లికుదురు మండలంలో రిగ్గింగ్ జరుగుతుందనే సమాచారంతో ఎంఎల్‌సి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డితో కలిసి వెళ్లారు. ఆ క్రమంలో అక్కడ జరిగిన గొడవలో గుర్తు తెలియని వ్యక్తి హుస్సేన్ నాయక్ వెనుక భాగంలో రాతితో బలమైన దెబ్బ కొట్టారని అప్పుడు జరిగిన ఆ గాయం క్రమంగా అది విషమించి ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్న హుస్సేన్‌నాయక్ లక్షల రూపాయలు వెచ్చించి వైద్యం చేసుకుంటున్నారని అతని అనుచరులు, సన్నిహితులు చెబుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి జడ్పిటిసిగా పనిచేసిన బానోతు కల్పన ఆమె భర్త మాజీ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు చెందిన సింగ్ లాల్ సైతం కాంగ్రెస్ పార్టీ ఎంపి టికెట్ ఆశించి మానుకోట పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో లక్షలు వెచ్చించి వాల్ రైటింగ్ రాయించారు. అయితే ఇది వెన్నెల వేలయని, అది మల్లెల మాసమని తొందరపడి ఒక కోయిల ముందే కూసింది అనే ఒక సినీ గేయ రచయిత గీతానికి 100 శాతం వర్తిస్తుంది. అనుకొండ అక్కడ ఒక విషయం హుస్సేన్ నాయక్ ఆరోగ్యం మంచిగా ఉంటే పరిస్థితులు వేరేలా ఉండేవని అతని అనుచరులు చెబుతున్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజా పక్షం/వెలుర్తి :** మండలంలోని అక్కంపల్లి, మహమ్మద్‌నగర్‌తండా, శేరి గ్రామాలలో శనివారం ఐకెపి సీసీలు ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు కష్ట పడి పండించిన ధాన్యంను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని వారు సూచించారు. కార్యక్రమంలో సీసీలు సత్యం, యాదగిరి, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

## బిటి రణదీవె ఆశాలయను కొనసాగిద్దాం



**ప్రజాపక్షం/వరంగల్ :** కార్మిక ఉద్యమ నేత సిఐటియూ వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బిటి రణదీవె ఆశయాలను కొనసాగిద్దామని సిఐటియూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాసు మాదవి అన్నారు. వరంగల్ లోని కరీమాబాద్‌లో సిఐటియూ ఏరియా కమిటి ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట కార్యాలయంలో బిటి రణదీవె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాధవి మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నేత సిఐటియూ వ్యవస్థాపక అధ్యక్షుడు బిటిర్ 1990 ఏప్రిల్ 06న అనారోగ్యంతో కన్నుమూశారన్నారు. బిటిఆర్ ఒక గొప్ప సిద్ధాంత వేత్త ఆలోచనపరుడు మేధావి అన్నారు. పోరాట యోధుడు మార్క్సిజం లేని నిజం వంట బుచ్చుకోని కార్మిక పోరాటాలను ఉద్యతం చేసి మహాగొప్ప మేదావి అన్నారు. శ్రామిక మహిళలని సంఘటితం చేయడంలో మనలో ఉన్న అవ లక్షణాలను పురుషాధిక్యత సమాజం ఫీడల్ భావజాలానికి వ్యతిరేకంగా స్త్రీలను చిన్న చూపు చూపిన పోరాటం చేసి కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి దోపిడిదారుల వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడన్నారు. మతవోన్మాద బిజెపిని రాబోయే ఎన్నికలలో కార్మిక వర్గం అంతా కలిసి ఓడించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియూ నాయకులు మద్దూరు రవీందర్, ఎస్‌కే మహబూబ్, ఎండి ఇస్మాయిల్, ఉడుత మల్లేషం, రాజ్‌కుమార్, రాఘవరెడ్డి, యాదగిరి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** వెంకటాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షురాలు బుర్ర రజిత అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై, ఎంపిటిసిలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాభివృద్ధిపై చర్చించుకునే సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా అధికారులు విధిగా హాజరు కావాలన్నారు. మూడు నెలల తర్వాత జరిగే సర్వసభ్య సమావేశానికి గైర్హాజరయ్యే అధికారులపై శాఖాపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. సర్వసభ్య సమావేశానికి వారం రోజుల ముందుగానే ప్రతి శాఖ నుండి వారి యొక్క ప్రగతి నివేదిక తదితర అంశాలతో కూడిన పత్రాలను ఒక్కొక్క శాఖ నుండి 50 పేజీలు పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రుద్రమాదేవి, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇస్రో యువికకు ఎంపికైన సెయింట్ మేరీస్ విద్యార్థిని



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ఇస్రో నిర్వహిస్తున్న యువికా కార్యక్రమానికి ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యార్థిని ఎంపికైంది. దేశ వ్యాప్తంగా ఇస్రో ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్పేస్ టెక్నాలజీ, స్పేస్ సైన్స్, స్పేస్ అప్లికేషన్ పై అవగాహన కల్పించడానికి గత ఫిబ్రవరి నెలలో ఆన్లైన్ క్విజ్ నిర్వహించింది. దీంతో రాష్ట్రం నుండి వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా, అర్హత సాధించిన 9 మంది విద్యార్థులను ఇస్రో శనివారం ప్రకటించింది. ఇందులో గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ హైస్కూల్ సిబిఎస్ఇ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని మొగిలి హరిత ఎంపికైంది. ఇస్రో ఆధ్వర్యంలో మే నెల 13వ తేదీ నుండి 24వ తేదీ వరకు హైదరాబాద్ లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ నందు వారికి స్పేస్ పై అవగాహన మరియు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి మాట్లాడుతూ ఇస్రో నిర్వహించిన పోటీలో తమ పాఠశాల విద్యార్థిని ఎంపికవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థినిని, గైడ్ టీచర్ నాగలక్ష్మిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విజయ పాల్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న రేవంత్ సర్కార్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రభుత్వ అసమర్ధ విధానాల తోనే రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నప్పటికి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శిం చారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత తొమ్మి దేండ్ల కెసిఆర్ పాలనలో సాగునీటి రంగాన్ని ప్రథమ ప్రాధాన్యంగా భావించి ముందుచూపుతో తీసుకున్న చర్యల ఫలితంగా రైతు తన కాళ్లపై తను నిలబడే స్థితికి వస్తే నేటి కాంగ్రెస్ సర్కార్ రైతాంగ సమస్యలు పట్టించుకోకుండా వ్యవసాయాన్ని తిరోగమన దిశకు నెట్టినట్లు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రయోగంగా చూపెట్టి కెసిఆర్ ను అప్రతిష్ఠ పాలు చేసే కుట్ర బుద్ధితో గోదావరిలో ఇవ్వాల్టికి నీళ్లు వృధా పోతున్నా ఎత్తిపోయకుండా, రిజర్వాయర్లలో ఉన్న నీటిని సరిగా విడుదల చేయకుండా నేడు తెలం గాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితికి తెచ్చి నట్లు ఎద్దేవా చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితంగా పంటలు ఎండిపోయాయని, ఎక రాకు రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. 2014 కు ముందు ఆకలి చావులు, ఆత్మహత్యలకు నిలయంగా ఉన్న తెలంగాణ కెసిఆర్ పరిపాలనలో దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందని, కానీ నేడు రైతులు తిరిగి ఆత్మహత్యలు చేసుకునే స్థితికి కాంగ్రెస్ తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పంట పెట్టుబడి సకాలంలో అందిం చగా, నేడు రైతుబంధు 100 రోజులు పూర్తయినా 5 ఎకరాల వరకు అందక పోవడం దారుణమని అన్నారు . ఒకే విడతలో రూ.2 లక్షల లోపు వ్యవ సాయ రుణాలను డిసెంబర్ 9న మాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం 4 నెలలు గడిచి కరువు కోరల్లో రైతులు విలవిల లాడుతున్నప్పటికి పట్టించుకోవడం లేదని అన్నారు. నాణ్యమైన కరెంటు ఇవ్వకపోవ డంతో మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్ లు కాలిపోయి రైతుపై అదనపు భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన ధాన్యానికి ప్రభుత్వం మ్యానిఫ స్టోలో ప్రకటించిన విధంగా రూ 500ల బోనస్ ఇవ్వని పక్షంలో రైతుంగాన్ని ఏకంచేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఇతర పార్టీల నాయకుల్ని కొనుగోలు చేయ డంపై ఉన్న శ్రద్ధ రైతుల ధాన్యాన్ని బోనస్ ఇచ్చి కొను గోలు చేయడంపై లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్ని కల్లో లబ్ధి పొందేందుకు మాత్రమే ఆయన జిమ్మి కులు ప్రదర్శిస్తుం డగా, పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు తమ ఓట్లతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## మైనారిటీలకు బట్టలు పంపిణీ

**ప్రజాపక్షం/శివంపేట :** మండల కేంద్రమైన శివం పేటలో ముస్లిం సోదర సోదరీమణులకు శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు వారాల గణేష్, మండల మైనారిటీ నాయకులు ఉన్నారు.

## పుస్తె, మట్టెలు బహుకరించిన బండారి

**ప్రజా పక్షం/శివంపేట :** శివంపేట్ మండల పరిధి లోని తాళ్లపల్లి తండా చెందిన శ్రీ గుగ్లోత్ శంకర్ నాయక్ కూతురు అనిత వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు బి ఆర్ఎస్ పార్టీ మండల కోశాధి కారి బండారి గంగాధర్ సంతోష పుస్తె మెట్టెలు బహుకరించారు. పుస్తె మెట్టెలు బహుకరించిన బండారి గంగాధర్ సంతోష్ కుటుంబ సభ్యులకు తాళ్లపల్లి తండావాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి యజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువసేన అధ్యక్షుడు నాగరాజు, కానిస్టేబుల్ సురేష్, విద్యా కమిటీ చైర్మన్, ప్రవీణ్, సతీష్, సంతోష్, బండారి క్రాంతి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడకు తరలిన కాంగ్రెస్ నాయకులు..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ జన జాతర భహిరంగ సభకు మానకొండూర్ నియోజకవర్గ ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారా యణ ఆదేశాల మేరకు శనివారం మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్ళారు.ఈ కార్యక్ర మంలో మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామో దర్,ఆయా ప్రజా సంఘాల నాయకులు,పార్టీ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన ఎఫ్డీసి మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** గిర్మాపూర్ గ్రామానికి చెందిన పోచయ్య 30 సంవత్సరాలుగా రాణే ఫ్యాక్ట రీలో కార్మికుడిగా పనిచేస్తుండగా, అనారోగ్యంతో బాధపడుతూ శనివారం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించడంతోపాటు ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. ఆయన వెంట నేతలు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాసంగిలో ఎండిపోయిన వరి, మొక్కజొన్న పంటలకు నష్టపరిహారం అందించాలి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** యాసంగి కాలంలో ఎండిపోయినవరి, మొక్కజొన్న పంటలకు నష్టపరి హారం అందేలా అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ అధికా రులకు సూచించారు. వేసవికాలంలో తాగునీటి కొరత రాకుండ మిషన్ భగీరథ అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైన సమస్య ఉంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. శనివారం స్థానిక విపంచి నిలయంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లా డారు. వ్యవసాయానకి,గృహావసరాలకు ఇబ్బంది కలు గకుండ విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. హరితహారంలో మొక్కలు ఎండిపోకుండ రెగ్యులర్‌గా నీరు అందించాలన్నారు. ఏసంగి కాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు చేయాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగులకుండ పని ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాటు చేయాలన్నారు. సర్పంచ్‌లు లేనందున గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమంపై అధికా రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వడదెబ్బతో జిల్లాలో ఏ ఒక్కరు మరణించకుండ ప్రజలను అప్ర మత్తం చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచా లన్నారు. జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండ స్పెషల్ డ్రైవ్ చేపట్టి అవసరమైన మరమ్మత్తులు చేపట్టి, వాటర్ రిసోర్స్ చేయించినట్లు తెలిపారు. ఎక్కడైన తాగునీటి సమస్య ఏర్పడితే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 230000టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. యాసంగి కాలంలో ధాన్యం కొను గోలుకు జిల్లా వ్యాప్తంగా 418 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరిధాన్యం కొనుగోలుకు రైతుల ఐరిస్ టెక్నాలజీని వినియోగిస్తామ న్నారు. ఈసమావేశంలో ఎంఎల్సి వంటేరు యాదవ రెడ్డి, జడ్పిటిసిలు, ఎంపిపీలు ,కోఆప్షన్ సభ్యులు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని ఓడించండి



**ప్రజాపక్షం/కొమురవెల్లి:** కొమురవెల్లి మండల కేంద్రం లోని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లా రెడ్డి మతోన్మాద బిజెపిని ఓడించాలన్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో కులాల మధ్య మతాల మధ్య వైశ్యా మ్యాలు రెచ్చగొట్టి పార్లమెంటు ఎన్నికలలో మరోసారి గెలవాలని ప్రయత్నం చేస్తుందన్నారు.కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామంలో రాంసాగర్ తాజా మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన గ్రామ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల న్నింటినీ ప్రైవేటు పరం చేస్తూ ప్రజలపై భారాలను మోపుతూ దేశ సమైక్యత సమగ్రతను దెబ్బతీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాం తాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా ఓడించాలని, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను అత్య ధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, అరుణ్, మల్లేశం, బిక్షపతి, నరేష్, మహేష్, శ్రీనివాస్, భరత్ పాల్గొన్నారు.

## జనజాతర సభకు భారీగా తరలిన జనగామ శ్రేణులు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** తుక్కుగూడలో శని వారం జరిగిన కాంగ్రెస్ జనజాతర బహిరంగ సభకు జనగామ నుండి పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. జనగామలోని డిసిసి కార్యాలయం వద్ద నియోజకవర్గం నుండి వెళ్లె వాహనాలకు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జెండా ఊపి ప్రారం భించారు. సుమారు 600 వాహనాల్లో ఐదువేల మందికి పైగా జనం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. కేసీఆర్ రైతులపై ప్రేమ చూపించినట్లు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ఆయన రైతు సంక్షేమా నికి కట్టుబడి ఉంటే కేంద్రం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలకు ఎందుకు మద్దతిచ్చారని ప్రశ్నించారు. తెలం గాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంతో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతోందని, కేసీఆర్ దొంగ దీక్షలు చేసినట్లే యాత్రలు చేస్తు కన్నీరు కారుస్తున్నాడన్నారు. రైతుల బాధలు నిజంగా తెలుసుకోవాలనుకున్నోడేతే దేవరుప్పుల యాత్రకు ముందే బోర్లు ఎందుకు వేయిం చారన్నారు. కాంగ్రెస్ అధికారిలోకి రాకుండా ఎన్నో కుట్రలు, ఫోన్ ట్యాపింగ్‌లు చేశారని, తన, తన కుటుం బీకుల పోన్లు కూడా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ట్యాప్ చేశాడని మండిపడ్డారు. తన ఇంటికి దగ్గరలోనే ఇళ్లను కిరాయికి తీసుకోవాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు.

## దళితులపై దాడులు చేసే వారికి చట్టం ప్రకారం శిక్షలు తప్పవు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** సమా జంలో తోటి మనుషులైన దళితు లను కులం పేరుతో దూషించి, దాడులకు పాల్పడుతు అవమా నపర్చే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, చట్టం ప్రకారం శిక్షలు తప్పవని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. గజ్వేల్ కోర్టులో దళిత న్యాయవాది రాజు పై, ములుగు మండలం కొత్తూరు దళిత యువకులు దాస్, శ్రీకాంత్, ఎల్లారావుపై దాడులు చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ముగిసిన తర్వాత రాష్ట్రమంతా పర్యటించి, కలెక్టర్లు, పోలీస్ కమి షనర్లు, ఎస్పీలతో సమీక్షించి దాడుల నివారణకు చర్యలు తీసుకుం టామని తెలిపారు. దాడుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించమని వివ రించారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి కేసులలో నిందితులకు 41 సిఆర్పి ప్రకారం నోటీస్ లు ఇస్తూ స్టేషన్ బెయిలు ఇస్తూ పోలీసులు ఎస్సీ, ఎస్టిల ప్రత్యేక రక్షణ చట్టం స్పూర్తి దెబ్బతీస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు ఎల్లారావు, శ్రీ కాంత్, దాస్ పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దటికి పటిష్ట చర్యలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** వేసవి సందర్భంగా తాగునీటి ఎద్ద టికి పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా తాగునీటి ఎద్దటి నివారణ ప్రత్యేక అధికారి, అగ్రికల్చర్ డైరె క్టర్ బి గోపి అధికారులను ఆదేశిం చారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా బి గోపి మాట్లాడుతూ వేసవి సందర్భంగా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయా ల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కోసం ప్రభుత్వం నిధులు కేటా యించిందన్నారు. నీటి మట్టం 13.42 నుండి 6.22కు పడిపో యిందన్నారు. గ్రామీణ స్థాయిలో క్షేత్రస్థాయి పరిశీలను చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించడం జరిగింద న్నారు. వారానికొకసారి ఎంపిడిఓలు రెండు గ్రామాలు పర్యటించా లని ఆదేశాలు జారీ చేశామన్నారు. మండల, గ్రామ స్థాయి సిబ్బంది సైతం క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనులు చేపట్టాల న్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓలు కొమురయ్య, వెంకన్న, జిల్లా పరిషత్ సిఈఓ అనిల్‌కుమార్, డిపిఓ వినోద్‌కుమార్, డిఈఓ రాము, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** పంట నష్టపోయిన రైతులకు ఎకరాలకు 25వేల రూపాయల పరిహారం చెల్లించడంతో పాటు బోనస్‌గా క్వింటాలుకు 500 రూపాయలు ఇవ్వాలని జన గామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పిలుపులో భాగంగా శనివారం జనగామ చౌరస్తా వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లా డుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రైతు బంధు నిధులు రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని, కౌలు రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, యాసంగి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఆహామీలు అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికి రైతు లకు పూర్తి స్థాయిలో రైతు బంధు ఇవ్వడం లేదన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్య లక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్నె సిద్దిలింగం, పసుల ఎబెల్, పెద్ది రాజిరెడ్డి, కౌన్సిలర్లు వాంకుడోతు అనిత పాల్గొన్నారు.